క్లుప్తంగా

పరిసరాల శుభ్రత పాటించాలి


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని కార్మికవాడల్లో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సీజనల్ వ్యాధులపై కళాప్రదర్శన నిర్వహించారు. వ్యాధులు ప్రబలకుండా తడి, పొడిచెత్త, పరిసరాల పరిసరాల పరిశుభ్రతను వివరించారు. సాంస్కృతిక సారథి బృందం లీడర్ ఎడ్మల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛతలో సిరిసిల్ల స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ..ఆట పాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రాంచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడ్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

సిరిసిల్లటౌన్: మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా సిరిసిల్లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో ఇంతేజామీ కమిటీ మస్జిద్, సిరిసిల్ల ఫలహీదార ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం మాట్లాడుతూ..ప్రవక్త చూపిన శాంతిమార్గంలో వేడుకలను జరుపుకోవాలన్నారు. ఎండీ నయీమ్, ఎండీ. మోసిన్, ఎండీ. రఫియొద్దీన్, ఎండీ.అంజద్, ఎండీ. చాంద్‌పాషా, అమీర్‌పాషా, జాకీర్, షనో, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు కరాటే నేర్చుకోవాలి


బాలికలను అభినందిస్తున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ: కరీంనగర్‌లో ఈనెల 15న జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించిన వేములవాడ బాలికలను ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి సోమవారం అభినందించారు. బాలికలు ఆత్మస్థైర్యానికి కరాటే నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్, స్కూల్ ప్రిన్సిపాల్ గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

గీతా జ్ఞానయజ్ఞం కరపత్రాలు ఆవిష్కరణ


తంగళ్లపల్లిలో గీతా జ్ఞానయజ్ఞం కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: చిన్మయ మిషన్ సిరిసిల్ల ఆధ్వర్యంలో సోమవారం తంగళ్లపల్లిలోని మార్కండేయ మందిరంలో గీతా జ్ఞానయజ్ఞం కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పూజ్యశ్రీ స్వామి యజ్ఞానంద ఉపన్యాసం ఇస్తారని.. ఈనెల 24 నుంచి 28 వరకు ఉదయం శ్రీగాయత్రి ఆశ్రమం పద్మనగర్‌లో, సాయంత్రం శ్రీ మార్కండేయ ఆలయం తంగళ్లపల్లిలో ప్రవచనాలు నిర్వహిస్తారని తెలిపారు. చిన్మయ మిషన్ అధ్యక్షుడు సజ్జనం శ్రీనివాస్, నల్ల సత్యనారయణ, లకావత్ మోతిలాల్, మేరుగు మల్లేశం, మ్యాన చంద్రశేఖర్, సిరిసిల్ల గీతాప్రచార సమితీ అధ్యక్షుడు కోడం నారయణ, జనపాల శంకరయ్య, రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, శ్రీనివాస్, అంకారపు రవి, గజభీంకార్ రాజన్న, మోర లక్ష్మీరాజం, సామల రమేశ్, మోర శ్రీహరి, సామల గణేష్, కోడం రమేశ్, జిల్లా నవీన్ పంతులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం


విరాళం అందిస్తున్న గౌడసంఘం సభ్యులు

కోనరావుపేట: మండలంలోని కొలనూర్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ. 50,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



బోయినపల్లి: మండలంలోని తడగొండలో గుంతలమయంగా ఉన్న రోడ్ల పరిసరాల్లో గ్రామానికి చెందిన కొండ శంకరయ్య ఆధ్వర్యంలో శ్రమదానం చేసి సోమవారం గుంతలు పూడ్చారు. మల్కాపూర్ రోడ్డు నుంచి గ్రామంలోని పలు వీధుల్లో రోడ్లపై ఉన్న గుంతల్లో మొరం పోసి పూడ్చినట్లు వారు పేర్కొన్నారు. శంకర్, సాహిత్, బుర్ర రాజు తదితరులు శ్రమదానం చేశారు.


గంభీరావుపేట: ముస్తఫానగర్‌లో గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న యువకులు


సిరిసిల్లలో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు
వినాయకుడి వేషధారణలో విద్యార్థి


సిరిసిల్ల గాంధీచౌక్‌లో చిన్నారుల నృత్యాలు


రుద్రంగి: శోభాయాత్రలో నృత్యం చేస్తున్న మహాలక్ష్మి గంగపుత్ర మహిళలు

వినాయకుడికి వీడ్కోలు

వేములవాడ నియోజవర్గంతోపాటు మండలాలు, సిరిసిల్లలోని పలు ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న గణనాథుడిని సోమవారం నిమజ్జనం చేశారు. రంగురంగుల కాగితాలు, పూలు, విద్యుద్దీపాలు అలంకరించిన వాహనాల్లో విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. డీజే పాటలకు అనుగుణంగా యువత తీన్మార్ స్టెప్పులు, భజనలు, మహిళల కోలాటం, చిన్నారుల కేరింతల మధ్య భక్తి శ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. – సాక్షి నెట్‌వర్క్




చందుర్తి: బండపల్లిలో దాండియా ఆడుతున్న మహిళలు


చందుర్తిలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గణనాథుడి శోభాయాత్ర


రుద్రంగి: నిమజ్జన వేడుకల్లో మహాలక్ష్మి గంగపుత్ర మహిళలు


ముస్తాబాద్: నామాపూర్‌లో నిమజ్జనానికి తరలిన గణనాథుడు


వేములవాడలో కరెంట్ పోవడంతో చీకట్లోనే నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు


సిరిసిల్లలో అన్నదానం


బోయినపల్లిలో గణపతి శోభాయాత్ర


ముస్తాబాద్: కొండాపూర్‌లో కుంకుమ పూజలు


వేములవాడరూరల్ : బొల్లారంలో..


వీర్నపల్లిలో శోభాయాత్ర

భక్తిశ్రద్ధలతో వ్రతాలు.. అన్నదానాలు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో వినాయక నవరాత్రోత్సలను భాగంగా పదోరోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో వివిధ మండపాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, సామూహిక కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న జిందం కళ దంపతులు

యోగా పోటీల్లో ప్రతిభ



సిరిసిల్లటౌన్: జిల్లా విద్యార్థులు, మహిళలు, యోగా క్రీడాకారులు రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఇటీవలే హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో యోగా పోటీల్లో 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 45 ఏళ్ల పురుషుల విభాగంలో పి. రమేశ్ (స్వర్ణం), 45 ఏళ్ల మహిళా విభాగంలో కుసుమ కుమారి (కాంస్యం), 35–45 మహిళా విభాగంలో ఎం. లావణ్య (రజతం), 16–18 ఏళ్ల బాలికల విభాగంలో వి. నందిని(రజతం), 16018 ఏళ్ల బాలుర విభాగంలో గంగుల కార్తీక్(రజతం) పతకాలు సాధించారు. యోగా శిక్షకులు సందీప్, నవీన్‌కుమార్, సరళదేవి, బుర్ర అశోక్, ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదనంగా మరో నిమజ్జనం పాయింట్

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రేమ్‌నగర్‌లో వినాయక నిమజ్జనం చేసే ప్రాంతంలో నీటిమట్టం పెరగడంతో మరో ప్రాంతాన్ని అదనంగా ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. తంగళ్లపల్లి మానేరు బ్రిడ్జి వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

భూమిపూజ

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో స్టేట్ డెవలప్‌మెంట్‌ఫండ్స్ రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ భవన నిర్మాణానికి సోమవారం అఖిలపక్ష నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, బీజేపీ సీనియర్ నాయకుడు గజభీంకార్ సంతోష్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, నాయకులు అంకారపు రవి, రాజు, ఆనందం, తిరుపతి, బాల్‌రెడ్డి, మచ్చ శ్రీనివాస్, రాజశేఖర్, ప్రశాంత్, ఆంజనేయులు, జగత్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న కోడం రమణ

తంగళ్లపల్లి: మండెపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమస్యలపై సీపీఎం పోరాటంతోనే జిల్లా అధికార యంత్రాంగం కదిలిందని పార్టీ మండల కార్యదర్శి కోడం రమణ అన్నారు. సోమవారం కేసీఆర్ నగర్‌లో ఆయన మాట్లాడారు. వారం రోజుల్లోపు ప్రత్యేక అధికారిని నియమించి మౌలిక సదుపాయాల నిర్వహణ చేపడతామని కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా హామీ ఇచ్చారని తెలిపారు. దాంతోపాటు కేసీఆర్‌నగర్ కాలనీవాసులకు ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు అన్నల్‌దాస్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఎండీకి నీటి విడుదల

బోయినపల్లి: మిడ్‌మానేరు ప్రాజెక్టు ఒక్క గేటు ద్వారా శనివారం ఎల్‌ఎండీకి 3,136 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. అనంతగిరి ప్యాకేజీ–10లోకి 6,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ నుంచి 7,350 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మిడ్‌మానేరు ప్రాజెక్టులో 26.66 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

పరామర్శ

గంభీరావుపేట: మండలం నర్మాల గ్రామానికి చెందిన మండల రైతుబంధు సమితి చైర్మన్ ధ్యాన బోయిన రాజేందర్ తండ్రి చంద్రయ్య సోమవారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పరామర్శించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు సలీం సోదరుడు ఖురేషీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు రవి, వెంకటేష్, లక్ష్మణ్, స్వామి తదితరులున్నారు.

వ్యక్తికి గాయాలు

ఇల్లంతకుంట: వినాయక విగ్రహాన్ని నిమజ్జనం కోసం ట్రాక్టర్‌లో ఎక్కిస్తుండగా ఒకేవైపు ఒరగడంతో ఓ వ్యక్తికి కాలుకు గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండపం వద్ద వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఎక్కిస్తుండగా ఒకే వైపు ఒరిగి హమాలీ కార్మికుడు పున్ని నాంపల్లి కాలుకు గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకొని వినాయక విగ్రహాన్ని జేసీబీతో ట్రాక్టర్‌లో ఎక్కించి నిమజ్జనానికి తరలించారు.

అంధకారంలో కోనరావుపేట

కోనరావుపేట: మండలకేంద్రంలో నాలుగు రో జులుగా అంధకారం నెలకొంది. కోనరావుపేట పోలీస్‌స్టేషన్ నుంచి అంకంపేట చౌరస్తా వరకు వీధి దీపాలు వెలగడం లేదు. మండలకేంద్రం కావడంతో పలు గ్రామాల నుంచి వివిధ అవసరాల నిమిత్తం కోనరావుపేటకు వస్తుంటారు. నాలుగైదు రోజులనుంచి వీధిదీపాలు వెలగకపోవడంతో మండలకేంద్రంతో పాటు, ఇతర గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

నివాళి

సిరిసిల్లటౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కార్మిక భవన్‌లో జిల్లాకు చెందిన అమరవీరుడు బద్దం ఎల్లారెడ్డి చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి, కడారి రాములు, నల్ల చంద్రమౌళి, అజ్జ వేణు, కే.వీ. అనసూర్య, సోమ నాగరాజు, మంత్రి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


బీవైనగర్‌లో చత్రసేన యూత్


బీవైనగర్ మహావీర్ మండపంలో కైలాసగిరి దర్శనం


అశోక్‌నగర్ అభివృద్ధి యువజన సంఘంలో..

రోషన్స్ జిగేల్

సిరిసిల్లలో వినాయక రోషన్లు ఆకట్టుకున్నాయి. నవరాత్రోత్సవాల్లో చివరి రోజైన సోమవారం వినాయక మండపాల నిర్వాహకులు రోషన్లు ఏర్పాటు చేశారు. అన్ని వినాయక మండపాల్లో బొమ్మల కొలువులతో ప్రత్యేకంగా అలంకరించారు. వినాయక మండపాలను విద్యుద్దీపాలు, భారీ సెట్టింగులతో ప్రత్యేకంగా అలంకరించారు. కైలాసగిరి పర్వతం, హిమాలయాలు, పల్లెవాతావరణాన్ని తలపించేలా బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. మహారాష్ట్ర తరహాలో రోషన్లు ఏర్పాట్లు చేయడం సిరిసిల్లలో వస్తున్న ఆనవాయితీ. వినాయక రోషన్లను చూసేందుకు వేలాది సంఖ్యలో రావడంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
– సిరిసిల్లటౌన్/సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్న సిరిసిల్ల


చిన్నారి శివతాండవం


రాంభగీచా మండపం క్షీరసముద్ర మదనం రూపంలో వినాయకుడు


పెద్ద బజార్ శందుర్‌లాల్ చడాయ్ మండపం

ఇద్దరిపై కేసు నమోదు

ఇల్లంతకుంట: కారుకు పోలీస్ సైరన్ పెట్టి తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ సోమవారం తెలిపారు. మండలంలోని సోమారంపేట గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్ తన డ్రైవర్ పల్మారి శ్రీనివాస్ కారుకు పోలీస్ సైరన్ పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండగా వారిని పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు.

సన్మానం

గంభీరావుపేట: మండలంలోని శ్రీగాథ గ్రామానికి చెందిన వేముల కాశాగౌడ్ ఇటీవల డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు ఆయనను సత్కరించారు. మాజీ సర్పంచ్ కత్తుల బాబు, ఉపసర్పంచ్ కాశీ, నాయకులు బాలరాజు, యాదాగౌడ్, వెంకటస్వామి, శ్రీనివాస్, కార్తీక్, గణేశ్, ప్రశాంత్, సతీష్, రాజు, దేవరాజు, సురేశ్, సంపత్, మల్లేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.